# పూజ్య గాంధీజీ!

ఎస్.ఆర్.నంది

గాంధీ గోళ్ళు గిల్లుకుంటూ చెట్టుకింద కూచున్నాడు. చుట్టూ పెద్దలు. ఆ చుట్టుపక్కల పది పదిహేను గ్రామ పెద్దలు. గాంధీ చిన్నగా నిట్టూర్పు విడిచి అన్నాడు.

"నేను చెప్పాల్సింది చెప్పాను. మీ సాధక బాధకాలు మీరు చెప్పారు. అందువల్ల మీకు ఏది యుక్తమని తోస్తే అదే చెయ్యండి. అయితే మరోసారి చెప్తున్నా. మద్య పానాన్ని నిషేధిస్తే మంచిదనిపిస్తోంది. ఇక వెళ్ళండి మరి."

అందరూ లేచారు.

గోపాలస్వామికి తన వూర్లో మద్యనిషేధం వెంటనే అమలు చెయ్యాలని వుంది. ఎందుకంటే సారా కాంట్రాక్టులన్నీ తన శత్రువుల చేతుల్లో వున్నాయి. నిషేధిస్తే వాళ్ళ వెన్నెముక విరిగిపోతుంది. విలవిల్లాడిపోతారు. డబ్బులేక కాళ్ళు పట్టుకుంటారని గోపాలస్వామి ఎత్తులు.

రెడ్డిగారికి తన వూళ్ళో ఎట్టి పరిస్థితుల్లోనూ సారాను నిషేధించ కూడదని ఎప్పుడో నిర్ణయించుకున్నాడు. ముసలాయన గాంధీ అలాగే అంటూవుంటాడు. కాని తన వాళ్లకొచ్చే నష్టం గురించి చెబుతుంటే, నీ యిష్టం ఎలాగో చేసుకో అంటాడు.

గుప్తాగారికి ఈ నిషేధం గిషేధం జాన్తానై. చెడిపోతారు జనం అంటారా? చెడిపోయేవాళ్ళు ఎలాగూ చెడిపోతారు. సారా తాగితేనేనా చెడిపోయేది? సిగరెట్ల మీద వార్నింగ్ రాస్తారు. అలాగే సారా ప్యాకట్ల మీద రాస్తే తాగేవాడు తాగుతాడు. తాగని వాడు తలొంచుకు పోతాడు. ఇక పెళ్ళాం మెళ్ళో పుస్తెలు అమ్ముకుని తాగుతారు జనం అంటారా! అమ్ముకునే దుర్మార్గుడు ఎలాగూ అమ్మేసుకుంటాడు. అది సారాకోసం ఈవాళ అమ్మితే రేపు గంజాయి కోసం అమ్ముతాడు. దేశం బాగుపడాలంటారు. దేశమా? ఎక్కడుందది? దేశం కోసం ఆలోచిస్తూ వర్తమానాన్ని నాశనం చేసుకోవడం మూర్ఖత్వం కదా.

ఇలా తలా ఒకరూ తలోరకంగా నిర్ణయించుకున్నారు.

గోపాలస్వామి వూరూ, రెడ్డిగారి వూరూ పక్కపక్క వూళ్ళు. గోపాలస్వామి నిషేధం ఎలాగూ అమలుపరుస్తాడు గాబట్టి తన బంధువులందర్నీ పిలిచాడు రెడ్డి.

"చూడండ్రా. గోపాలస్వామి వూరూ మనవూరూ దాదాపు అంటుకునే వుంటాయి. మన వూరు పొలిమేరల్లో మీ సారా దుఖాణాలని వెంటనే తెరవండి." అన్నాడు రెడ్డిగారు.

"వూరు చివర్న బేరా లేవుంటాయ్ బావా!" రెడ్డిగారు కళ్ళు పెద్దవి చేశాడు.

"బావ ఏం చేసినా మన కోసమే చేస్తాడ్రా. వూరికోసం కాదు చెప్పినట్టు చెయ్యి" మరో పుత్రెడ్డి అన్నాడు.

మర్నాటికే రెడ్డిపాలెం పొలిమేర లోపది సారాపాకలు. సారాపీపాలు ధారాళంగా అక్కడి గుడిశల్లోకి చేరిపోయాయి. సారాప్రియులకి ఉత్సాహం కలిగించడంకోసం మైకులూ, పాటలూ పెట్టారు.

ఆ పక్కనే శ్మశానం వుంది. అక్కడ విశ్రాంతి తీసుకుంటున్న భూత ప్రేత పిశాచాలకి ఈ మైకుల గోలకి మెలకు వచ్చి సంగతేవిటో తెల్సుకు రమ్మనమని ఒక భూతాన్ని పంపించాయి.

గోపాలస్వామి వూర్లో వెంటనే సారా అమ్మకాలని నిషేధించారు.

దాంతో జనం తలెత్తి పోయారు.

"ఇంత వరకూ ఎంత కావాలంటే అంతా పోశారు. తాగాం. తాగుడు అలవాటు లేనివాళ్ళం కూడా తాగాం. ఇప్పుడు షడన్‌గా సారా సరఫరా ఆపేస్తే మా ఆరోగ్యాలు ఏం కావాలి ప్రభువరా?" అని బాధపడ్డారు. ఏడ్చారు. దొర్లారు. జండాలు తీసుకున్నారు. నినాదాలు చేశారు. పోలీసులొచ్చారు. పట్టుకున్నారు. తన్నారు, కటకటాల మెకతోశారు. జడ్జీలు ఫలానా సెక్షన్ ప్రకారం తాగడం తప్పన్నారు. తప్పు అన్న దాన్ని ఎదిరించారు గాబట్టి ఆర్నెల్లు జైలన్నారు.

"పక్కూళ్ళో అమ్ముతున్నారు. అక్కడ కాని తప్పు ఇక్కడెలా తప్పు? నిషేధం ఎత్తెయ్యాలి. బోలో స్వతంత్ర భారత్‌కీ...జై... మహాత్మా గాంధీ ఘాథీ...ఝై...

మళ్ళీ లాఠీ ఛార్జీ, ఫైరింగ్.

"ఒరే ఈ వూళ్ళో వుండి ఈ ఎదవల్తో ఇలా తన్నుల్తినే కంటే పక్కూరికి పోయి కావాల్సినంత తాగి జల్సా చేసుకుని తెల్లారేసరికి మనూరొస్తే బోలే?"

బాగుందనుకున్నారు.

సైకిళ్ళున్న వాళ్ళు సైకిళ్ళు తీసుకుని పోయారు. సైకిళ్ళులేని వాళ్ళు, అద్దె సైకిళ్ళు మొత్తం - హోల్ రాత్రికి - అద్దెకు తీసుకొని పోయారు. అప్పటికీ సైకిళ్ళు చాలక కొత్త సైకిళ్ళకి సైకిల్ కంపెనీలకు ఆర్డర్ చేసి పారేశారు.


ఆ సైకిల్ తయారు కంపెనీలన్నీ గోపాలస్వామి కొడుకు చేతుల్లో వున్నవే. సైకిళ్ళు తెగ అమ్మకం పెరిగి పోయి గోపాలస్వామి కొడుకు అడ్డంగా లాభాలు ఆర్జించేశాడు.

గోపాలస్వామి వూర్లోనుంచి జనం తండోపతండాలుగా రెడ్డిపాలెంకి వస్తూ వుండడంతో, ఆ వూరు పొలిమేర ఖాళీస్థలాల్లో పాకలు వేసుకుని రకరకాల వ్యాపారాలు మొదలెట్టేశారు. రెడ్డిగారి అల్లుడు ఒక పేకాట కంపెనీ, ఆపక్కనే కబాబుల హోటల్, ఆ లోపల డాన్సుల డేవ్పుని పెట్టేసాడు.

అవతల కూడా మరో పోటీ మాంసాహార హోటల్, రాజా భోజన హోటలూ లేచిపోయాయి.

ఇంతపెద్దహోటల్స్‌లో కబాబులూ, చీకులూ కొనుక్కోలేని కూలి వాళ్ళ జనం చెట్టుకింద కబాబులు కాల్చే పైడమ్మ దగ్గర నాసిరకం గొడ్డు

వూళ్ళో సారా అమ్మకాలు వుండవని తెలిసి జనం చాలా బాధపడి పోయారు కొందరికి మూర్ఛరోగం వచ్చి కిందపడి కొట్టుకున్నారు అంతా వూరి పొలిమేరల్లోకి చేరుకున్నారు. పక్కవూళ్ళోకి పారిపోవచ్చని



మాంసం కబాబులూ, పంది మాంసం కబాబులూ కొనుక్కుని తినేవారు.

వీళ్లని రక్షించడానికి ఓ 'ఎల్లెంపీ' డాక్టరు చిన్న పూరిపాకేసుకుని 'ఇండీసన్లు' కసాబిసా పొడిచేసి రెండు చేతుల్తోతా గడించేసుకుంటున్నాడు.

ఇన్ని సౌకర్యాలు రెడ్డిపాలెంలో రాత్రిళ్ళు జరగడంతో, రాత్రిళ్ళు ఈ వూరి జనసంఖ్య పెరిగిపోయి, గోపాలస్వామి గ్రామం క్రమేపీ క్షీణదశకు వచ్చేసింది.

అయితే గోపాలస్వామి కొడుకు మాత్రం కోట్లు గడించేసి ''కోట్లేశ్వరు' డైపోయాడు. రెడ్డిపాలెం జనం–ఇంతకు ముందు తాగుడు అలవాటు లేనివాళ్ళు కూడా–మొత్తం బ్రాందీ బానిసలైపోయారు.

''బ్రాందీలో ఏం సుఖముంద్రా పచ్చినోడా! నీ జిమ్మడిపోనూ, ఇంట్లో బిడ్డలకి కూడులేదు కుమ్మరం లేదు. నువ్వక్కడి కేవుందని వెల్తన్నావ్‌రా?'' అంటూ భార్యలు మూకుమ్మడిగా జనాన్ని తిట్టడం మొదలెట్టారు.

''ఇలే, అక్కడీళ్లు సారా తాగడానికి ఎల్లం లేదే. అక్కడ జరుగుతున్న పక్కయాపారాలకి ఎల్తున్నారు'' అని ఏ యిల్లాలూ అనలేదు.

''ఏంటా యాపారాలు?'' అని ఏ గృహిణీ అడగలేదు.

జనం మాత్రం ఒక నిర్ణయానికి వచ్చారు. ఇకనుంచి మగాళ్ళు ఆ సారాపాకలకి వెళ్ళి తాగారో చీపుర్లూ చాటలు పెట్టి సన్మానాలు చెయ్యాలని పూనుకున్నారు.

కొందర్ని చితకబాదారు కూడా.

దాంతో చాలావరకూ జనం సారాపాకలకు వెళ్ళడం తగ్గించేశారు. దీనికి తోడు గోపాలస్వామి వూళ్ళో ఆయనగారి శత్రువర్గం వూళ్ళోనే భట్టీలు పెట్టేసి నాటుసారా సరఫరా చెయ్యటం మొదలెట్టడంతో గోపాలస్వామి సైకిళ్ళ వ్యాపారం డల్లయిపోయింది.

''యాపారం దెబ్బతింటోంది సావీ! ఏంటిప్పుడు సెయ్యాలి'' అని సైకిల్ వ్యాపారస్తులంతా గోపాలస్వామిని నిలేశారు.

''అయితే నిషేధం ఎత్తెయ్యాలా?''

''అదే మంచిదేమోనయ్యా! పైనెల్నుంచి మన పంచాయితీ సమితి ఎలక్షన్లు జరుగుతాయి. మనం వుంటావో వూడ్తావో తెలవదు. ఇంతవరకూ మద్యనిషేధాన్ని అమలుపరిచి కోట్లు ఆర్జించా సైకిళ్ళ మీద. ఇప్పుడు తకాల్ని ముందే సారా లైసెన్సులు తీసేసుకుని వుంచుకుందాం. లైసెన్సులిలాగ సేతికందడం. అలాగ మన సారానిషేదం ఎత్తేసి మనం సారా దుఖాణాల్లో కూచోడం వొకేసారి జరగాలి'' అన్నాడు గోపాలస్వామి.

''వుపాయం బాగుందయ్యా! జనంలో కూడా సారానిషేధం వల్ల చాలా అసంతృప్తి చోటుచేసుకుంది. అందువల్ల నిషేధం ఎత్తేసావనుకో జనం సంతోషించి మన్ని నెత్తినెక్కించుకుంటారు. పైగా కొత్త లైసెన్సులు మనం తీసుకోడం వల్ల ఆ శత్రుపక్షవోళ్ళు శంకరగిరి మాన్యాలు పట్టిపోవలసిందే'' అన్నాడు మరో ఎంకటస్వామి.

ఇది సావులోరి ఎత్తులు.

అయితే అక్కడ రెడ్డిపాలెం రెడ్డిగారికి ఈ సామి నిషేధం ఎత్తివేత గురించి తెలిసింది.

''బావా! అళ్ళు సారా అమ్మకాల్ని నిషేధిస్తే యాపారం బాగా పడిపోదా? అళ్ళ వూర్లోనే సారా దొరికితే యిక్కడెందుకొస్తారాళ్ళు?'' అని మరో వృద్ధ రెడ్డి బాధ పడిపోయాడు.

రెడ్డి చిర్నవ్వు నవ్వి వీపుతట్టాడు.

''రేపు అంతా యిక్కడికి రండి. వూరేగింపు చేద్దాం''

''వూరేగింపెందుకు బావా?''

''సెప్పినట్టు చెయ్యి. అడ్డదిడ్డం ప్రశ్న వెయ్యకు''

''బావ మన బాగుకోసమే సీటు మీద కూచున్నాడ్రా. మనకి ద్రోహం చేస్తాడా? ఎళ్ళు, ఎళ్ళి జనాన్ని పోగెయ్.''

మర్నాడు పొద్దుటే వేలాది, లక్షలాది, కోట్లాది జనం వూరేగింపుకి తయారైపోయారు.

మరో రెడ్డిగారు సారా నిషేధం మీద కవితలు రాసేశారు.

మరో బాబుగారి నాట్యమండలి చెంబులూ తెప్పాలాలు తీసుకుని పాటలు మొదలెట్టారు.

వూరేగింపు బ్రహ్మాండంగా జరిగిపోయింది. వేలాది, లక్షలాది, కోట్లాది జనం వూరు చివరికి చేరారు.

మీటింగు బ్రహ్మాండంగా జరిగిపోయింది. సభ మొదలవుతోంది. రెడ్డిగారిని వేదిక మీదికి తీసుకొచ్చారు. రెడ్డిగారు మెళ్ళో వేసిన దండ తియ్యకుండానే వుపన్యాసం మొదలు పెట్టాడు.

"సోదర సోదరీమణులారా! ఈవాళ నుంచి మనూళ్ళో కూడా సారా అమ్మకాలు ఆపేస్తున్నామని ఆర్డరు జారీ చేస్తున్నాను. అయితే సాములోరి వూళ్ళో అంటే మన పక్కవూళ్ళో మద్యనిషేధం ఎత్తేస్తున్నారు. అక్కడ సారా యిచ్చలయిడిగా అమ్మేస్తారట. మనూరోళ్ళు అక్కడికి వెళ్ళి తాగకుండా మీ ఆడంగులంతా కలిసి మీ మీ మొగుళ్ళని కట్టుదిట్టం చెయ్యాలి! అయినా మీ కళ్ళుగప్పి వాళ్ళు ఎళ్ళిపోతారేమోనని నా అనుమానం. అందువల్ల మనవూరి పొలిమేర్ల దగ్గర మీరు కాపలాకాస్తే మంచిది" అని కరతాళధ్వనుల మధ్య వుపన్యాసాన్ని ముగించారు.

వూళ్ళో సారా అమ్మకాలు వుండవని తెలిసి జనం చాలా బాధపడిపోయారు. కొందరికి మూర్ఛరోగం వచ్చి కిందపడికొట్టుకున్నారు. అయినా ఏవన్నా ఛాన్సు దొరికితే పక్క వూళ్ళోకి పారిపోవచ్చని అంతా వూరి పొలిమేర్లకు చేరుకున్నారు.

కాని అక్కడ వేలకొద్దీ, లక్షలకొద్దీ, కోట్లకొద్దీ ఆడవాళ్ళు చీపుర్లు పట్టుకుని నిలబడ్డంతో చాలాసేపు జనం అక్కడే తచ్చాడారు.

"ఒరే మన ఆడోళ్ళు ఇంత తొందరగా పొలిమేర్లు వొదిలిపోరురా. కాసేపు మనం పేకాట క్లబ్బుల్లోకెళ్దాం. పక్కనే మిల్రటీ హోటల్లో ఏవన్న దొరుకుతుందేమో తినొద్దాం సరేనా?"

అంతా అటు మెల్లగా వెళ్ళారు.



## అభాగ్యశోధనం

పగిలితే గుండెపిండి నిండివ హుండీ
తగిలితే క్షణంలో లక్షలు సుమండీ
లలాటంలో లాటరీ రేఖలుండవండీ
ఆగ్రహంలో టికెట్లు పదివేల
ముక్కలండీ

– రాంపి




సారా దుఖాణాలు మూతపడ్డంతో సైడ్ బిజినెస్‌లు వూపందుకున్నాయి. ఇంతకు ముందు సారా దుఖాణాల్లోనే జేబులు ఖాళీచేసేసుకునే జనం లాటరీ ఆడడానికీ, ముక్కల పేక ఆడడానికీమూగిపోయారు. కొందరు డాన్స్ పిల్లల డాన్స్‌లు చూడ్డానికి ఎగబడ్డారు. కొందరు కుక్కల సర్కస్ చూడ్డానికి కూచున్నారు. కొందరు టెంట్ సినిమాల్లోకి దూరిపోయారు. మిగతా డబ్బు కాఫీ టీలకు అయిపోయి జేబులు ఖాళీఅయిపోయాయి..

తెల్లారేసరికి ఆడవాళ్ళు చీపుర్లు పట్టుకుని యిళ్ళకి పోయారు.

"ఒరే ఆడాళ్ళంతా ఇళ్ళకు పోయార్రా! సాములోరి వూరికిపోయి సుక్కేసుకొద్దామేంటి?"

"డబ్బులేయిరా ఎదవ నాకొడకల్లారా, రండి రేపొద్దాం"

తెలలారేసరికి వీళ్ళ జేబులు ఖాళీ అయిపోయి యిళ్ళకి పోతున్నారనే వార్త స్వామిగారికి తెలిసింది.

"ఒరే! డబ్బులేక రెడ్డిపాలెం జనం మనూరికి రాటంలేదురా. ఎల్లి లోపాయికారీగా ఆళ్ళకి చెప్పండి! ఇక్కడకి పొద్దుటే వొచ్చెయ్యండి డబ్బు అప్పు యిస్తాం ఆ అప్పు డబ్బులో ఎంతకావాలంటే అంతా తాగండి" అని చెప్పిరండి" అని గోపాలస్వామి జనాన్ని తోలాడు.

ఈ విషయం రెడ్డికి తెలిసింది.

"ఒరే గోపాలస్వామిగాడి ఎత్తులు చూశార్రా? మనోళ్ళకి వాడే అప్పులిచ్చి వాడే సారా పోస్తాడట."

"పోనీ బాబూ! రాత్రిళ్ళు మన డాన్సుల హాళ్ళు నిండుతున్నాయ్. ఒటేళ్లలో ఏ ఎదవ మాంసం పెట్టినా తినేస్తున్నారు. ఇక ఆళ్ళకి మిగిలేదేవుంటాది?"

బామ్మర్ది ప్రాప్తదృష్టికి రెడ్డికి కోపం వచ్చింది.

"ఎదవా! మనకి రాత్రొచ్చే లాభాల గురించే ఆలోచిస్తున్నావ్ గాని పగలు మనపొలాల్లో పన్లేం జరుగుతున్నాయిరా? రాత్రిళ్ళు ఇంతకు ముందు ఇక్కడే తాగి ఈ వూళ్ళోనే పడుకునే వారు. పొద్దుటే లేచి మన పొలాల్లోకి వచ్చి పనులు చేసేవారు. ఇప్పుడు పగలు ఈ ఎదవలు సామిగారి వూళ్లోకిపోయి అప్పుచేసి సారాతాగి తొంగుంటే మన పొలం పనెవడు చేస్తార్రా? అందుకని ఆడోళ్ల నందర్ని మళ్లీ రేపెట్టి పగలు కూడా పొలిమేర్లలో కాపలా వుండేటట్టు చెయ్ సరేనా?"

బామ్మర్దిగారు అలాగే ఆడవాళ్ళని పోగేసి పగలూ రాత్రిళ్ళూ పొలిమేర్ల దగ్గర కాపలా పెట్టించాడు.

ఆడవాళ్ళు కూడా ఎంతో ఆనందించారు.

"రెడ్డి బాబుగారు మాగోడు విని సారా అమ్మకాలు ఆపించేశారు. పక్కవూళ్ళోకి పోయే జనాన్ని పగలు కూడా వెళ్ళకుండా కట్టుదిట్టంగా ఖాయిదా చేశారు. తర్వాత ఎలచ్చన్లో మా రెడ్డిగారికే వోటెయ్యాలి" అని ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు.

రెడ్డిగారి ఆశయం నెరవేరింది.

అతని 'పంచవర్ష ప్రణాళిక'ల లక్ష్యం వెయ్యికోట్లు గడించాలని. అవతల గోపాలస్వామిదీ అదే లక్ష్యం

లక్ష్యాలు ఇద్దరివీ నెరవేరాయి. కాని ఐదేళ్ళక్రితం కిలో రెండ్రూపాయలున్న బియ్యం ఇప్పుడు పదిరూపాయల్లోకి దేకింది. రెడ్డిగారి బియ్యం వ్యాపారం బ్రహ్మాండంగా సాగిపోతోంది.

అవతల రామస్వామిగారి ధాన్యం మిల్లులూ తెగ ఆడేస్తున్నాయి. అయితే ఎవరికీ తెలియందీ, ఎవరూ పట్టించుకోని విషయం స్వామీ, రెడ్డీ కూడా ప్రాణస్నేహితులని. ☐

